సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
డిజిటల్
బుధవారం, జూలై 03, 2024

# కేటీఆర్ మాటలు..
# బాధించాయి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆవేదన..

### విమర్శలు చేసినవారు అత్మ విమర్శలు చేసుకోవాలి..
### జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ లో చేరా..



తెలంగాణ ప్రభ (కోరుట్ల): కేటీఆర్ మాటలు నన్ను బాధించాయని, విమర్శలు చేసినవారు అత్మ విమర్శలు చేసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి కొసం కాంగ్రెస్ లో చేరానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి నడిస్తే అభివృద్ధి సాధ్యమని భావించా అని తెలిపారు. రైతుల కోసం రుణమాఫి చేయడానికి ప్రక్రియ ప్రారంభం చేసారు ముఖ్యమంత్రి అని తెలిపారు. తెలంగాణలో ఎక్కడ లేని విధంగా జగిత్యాలలో డబుల్ బెడ్ రూం కట్టించాం.. దీనికి సంబంధించిన డబ్బులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మా కుటుంబం అంతా కాంగ్రెస్ లోనే ఉన్నారని తెలిపారు. నేను బిఅర్ఎస్ లోకి వచ్చినప్పుడు కనీసం ఒక్క కౌన్సిలర్ లేని పరిస్థితి అన్నారు. మొదటిసారి ఓడిపోయినా కవిత సహకారం తో బీఆర్ఎస్ పార్టీ స్ట్రెంతెన్ చేసానని అన్నారు. డబుల్ బెడ్ రూం కట్టడానికి ఎవరూ ముందుకు రాకపోతే మా బంధువుతో కట్టించానని తెలిపారు. నన్ను రెండవసారి ఎమ్మెల్యే గా గెలిపించినందుకు నేను అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. కేటిఅర్ మాటలు నన్ను బాధించాయని ఆవేదన వ్యక్తం చేశారు. విమర్శలు చేసినవారు అత్మ విమర్శలు చేసుకోవాలని క్లారిటీ ఇచ్చారు. గతంలో వేరే పార్టీలో గెలిచినవారిని ఎలా చేర్చుకోన్నారన్నారు. జగిత్యాల అభివృద్ధే నా లక్ష్యమని తెలిపారు. నేను ఒక డాక్టర్ ని, చాలా కుటుంబాలని సాదుకునేంత అర్థికంగా ఉన్నవాడిని అన్నారు.

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342

### 20 ఏళ్లుగా అక్కడే తిష్ట

- నిబంధనలకు తూట్లు.. అక్రమాలకు అందలం..
- ప్రధాన పూజారితో కుమ్మక్కయి అక్రమాలు
- బినామీ పేర్లతో టెండర్లను దక్కించుకుంటున్న వైనం
- పై అధికారులతో 'రహస్య ఒప్పందం'
- టెండర్ ముగిసినా.. కొత్తవారికి నో ఛాన్స్

3 లో



# గుంజేడులో అవినీతి ఊవో



# ఘనంగా బోనాలు

## ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) : సూరారం డివిజన్ నెహ్రూ నగర్ లోని జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్ దేవాలయ బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జగదాంబ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, నిజాంపేట్ కార్పొరేటర్ ఆగం రాజు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, ప్రభుదాస్, ఫెరోజ్, ఆలయ కమిటీ సభ్యులు దశరథ్, జగన్, శంకర్, మంగ్యలాల్, రవి, స్వామి తదితరులు పాల్గొన్నారు.




## యువకుడి ఆత్మహత్య



తెలంగాణ ప్రభ,(తంగళ్ళపల్లి) : మద్యానికి బానిసై ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఐతం విజయ కుమారుడు ఐతం అజయ్ (25) కొంతకాలంగా మద్యానికి బానిసై చెప్పిన వినకుండా ఇతరులతో గొడవ పడుతూ రాత్రిళ్ళు తాగి ఇంటికి వచ్చేవాడు.గతంలో మూడుసార్లు ఉరేసుకుని ఆత్మహత్య ప్రయత్నం చేయగా. తల్లి ఆపింది. ఈ క్రమంలో మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి వచ్చేసరికి ఇంటి తలుపులు వేసి ఉండడంతో ఎంత పిలిచినా పలకకపోవడంతో పెద్ద కుమారుడు అంజి తో కలిసి తలుపులను గట్టిగా తోసి లోపలికి వెళ్లి చూసేసరికి ఫ్యానుకు ఉరేసుకొని వేలాడుతున్నాడు. కిందికి దింపి చూసేసరికి అప్పటికే మృతి చెందాడు. పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ కి తరలించారు. మృతుని తల్లి విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి.సుధాకర్ తెలిపారు.

# డ్రైనేజీ వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచాలి

## కలెక్టర్ బి.సత్యప్రసాద్

### అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన



తెలంగాణ ప్రభ (కోరుట్ల): మున్సిపాలిటీలో డ్రైనేజి వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మెట్ పల్లి మున్సిపాలిటిలో డ్రైనేజి వ్యవస్థను, ముంపు ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. డ్రైనేజి వ్యవస్థను శుభ్రంగా ఉంచుటకు ఎప్పటికపుడు శానిటేషన్ చేయించాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలంను దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు ఉండకుండా, ఇండ్లలోకి నీరు వెళ్ళకుండా నీటిని దారి మళ్లించి పెద్ద డ్రైనేజిని నిర్మించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నూతనంగా జరుగుతున్న నిర్మాణ పనులను నాణ్యమైనవిగా ఉండే విధంగా చూడాలని, అలాగే పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మెట్ పల్లి ఆర్.డి.ఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రభుత్వ భూమి పరిశీలన**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి కోరుట్ల పట్టణంలోని శివారు ప్రాంతంలోని సంగేం రోడ్డులో "ఇంటిగ్రేటెడ్




రెసిడెన్షియల్ స్కూల్" నిర్మాణానికి గుర్తించిన సర్వే నెంబర్ 923 లో 20 ఎకరాల ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు. గుర్తించిన భూమికి సర్వే చేసి హద్దులను నిర్ణయించాలని ఆర్డిఓ ఆనంద్ కుమార్ ను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ ఆనంద్ కుమార్, ఎమ్మార్వో కిషన్ తదితరులు పాల్గొన్నారు.

**అంగన్వాడి కేంద్రం తనిఖీ**

మెటుపల్లి పట్టణంలో మంగళవారం మెటుపల్లి -4 అనే అంగన్ వాడి కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని రికార్డులు పరిశీలించారు, భోజన నమోదులు, టైం టేబుల్, భోజన మెనూ, ఫుడ్, స్టాక్, అంతేకాకుండా అంగన్ వాడిలో ఇచ్చే గుడ్డు నాణ్యతను స్వయంగా పరిశీలించారు. స్కూల్ పిల్లల హాజరు, గర్భిణిలు, బాలింతల హాజరు నమోదులు, ఎన్హెచ్టీఎస్ మొబైల్ యాప్ లో పరిశీలించారు. అంతేకాకుండా అంగన్వాడి కేంద్రములో ఉన్న పిల్లల ,ఎత్తుల , బరువులు స్వయంగా పరిశీలించారు. ఎన్హెచ్టీఎస్ మొబైల్ యాప్ లో , లోప పోషణ ఉన్న పిల్లలు ఎవరున్నారో యాప్ లో చెక్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్ వాడి కేంద్రాల్లో పిల్లల పెరుగుదల పర్యవేక్షణ నివేదికల గురించి అడిగారు. పిల్లల పెరుగుదల పర్యవేక్షణ ను క్రమంగా చేపట్టి ఖచ్చితమైన పిల్లల ఎత్తులు, బరువులు నమోదు చేయాలని సర్వేలోని తేడాలు ఉండరాదని అంగన్ వాడి టీచర్లను ఆదేశించారు, మరియు గ్రామాలలో ,గ్రామ పంచాయితి సిబ్బంది అంగన్ వాడి కేంద్రాలను పర్యవేక్షణా చేపట్టి ప్రి స్కూల్ పిల్లల విద్య, పెరుగుదల పర్యవేక్షణ చేపట్టి , ఖచ్చితమైన నివేదికలు సమర్పించాలని ఆయన సూచించారు.





## మండల పరిషత్ సభ్యులకు

# ఆత్మీయ సన్మానం

తెలంగాణ ప్రభ,(తంగళ్ళపల్లి) : తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల పరిషత్ సభ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాలలో వారు చేసిన పనులను అలాగే వారి యొక్క భావాలను పంచుకున్నారు. పదవి ఉన్నంతవరకే కాదు పదవి లేకున్న, ప్రజలకు మనం సహాయపడాలని అన్నారు. అనంతరం సర్పంచులను, ఎంపీటీసీలను ఎంపీపీ పడిగల మానస రాజు శాలువాలు, మెమొంటోలతో సన్మానించారు.అలాగే ఎంపీపీని ఎంపీటీసీలు సర్పంచులు సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, ఎంపీడీవో కుందారపు లక్ష్మీనారాయణ, ఎంపీ ఓ జోగం రాజు, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్,ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, నాయకులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లియో క్లబ్ నాయకుడికి

# మల్టిపుల్ అవార్డు

తెలంగాణ ప్రభ (కోరుట్ల) : లియో క్లబ్ మల్టిపుల్ 320 ఆధ్వర్యంలో నిర్వహించిన లియో మల్టికాన్ 2024 వేడుకలు హైదరాబాద్ లయన్స్ భవన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో 2023-2024 సంవత్సరంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను అవార్డు ఆఫ్ ఎక్సెలెన్స్ అవార్డును లియో ఎండి అమేర్ ను లియో మల్టిపుల్ వారు బహుకరించడం జరిగింది. ఈ అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా లియో మల్టిపుల్ వారికి ధన్యవాదాలు తెలపడం జరిగింది.



## 20 ఏళ్లుగా అక్కడే తిష్ట

- నిబంధనలకు తూట్లు.. అక్రమాలకు అందలం..
- ప్రధాన పూజారితో కుమ్మక్కయి అక్రమాలు
- బినామీ పేర్లతో టెండర్లను దక్కించుకుంటున్న వైనం
- పై అధికారులతో 'రహస్య ఒప్పందం'
- టెండర్ ముగిసినా.. కొత్తవారికి నో ఛాన్స్
- తన వారికి దక్కించుకునేందుకు పదేపదే వాయిదాలు
- విసిగి వేసారుతున్న టెండరు దారులు
- ఎవరినీ వదలని ఈవో
- గర్భగుడి టికెట్ నుంచి తలనీలాల వరకూ దోపిడే



# గుంజేడులో అవినీతి ఈవో

**గుంజేడు ముసలమ్మ ఆలయంలో అవినీతి ఈవో రాజ్యమేలుతున్నాడు. 20 ఏండ్లుగా నిబంధలనకు విరుద్ధంగా ఒకే దగ్గర తిష్ట వేసి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాడు. నిబంధలనలకు తూట్లు పొడిచి ఇష్టారీతిన వ్యవహరిస్తూ ఆలయ ఖజానాను దోపిడీ చేస్తున్నాడు. ప్రధాన పూజారి నర్సయ్యతో కుమ్మక్కై ఆలయ టెండర్లను బినామీల పేరిట దక్కించుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నాడు. పై అధికారులతో కుదుర్చుకున్న 'రహస్య ఒప్పందం'తో ఆయన గారు 'ఆడింది ఆట.. పాడింది పాట'.. అన్న చందంగా సాగుతోంది. ఈ అవినీతి అనకొండ తన స్వస్థలం మరిపెడ బంగ్లాతో పాటు హన్మకొండ, హైదరాబాద్ నగరంలో బిల్డింగ్ లు వెనకేసుకున్నాడు. మే30 తో టెండర్ ముగిసినా.. వేలం పాడకుండా తన బినామీలకు దక్కించుకునే అవకాశం కోసం పదేపదే ఇప్పటి వరకూ ఏడు సార్లు వాయిదా వేశారు. పదేపదే తిరిగి విసిగి వేసారిన టెండర్ దారులు మరోసారి వచ్చేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారు. ఈవో అక్రమాలు గర్భగుడి టికెట్ నుంచి తలనీలాల వరకూ అప్రతిహతంగా కొనసాగుతోంది!?**

– తెలంగాణ ప్రభ, వరంగల్

సాధారణంగా ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా.. నిబంధనల మేరకు మూడేళ్లకు ఒకసారి బదిలీ, ప్రమోషన్ పై పక్క మండలమూ, జిల్లాకో వెళ్తుంటారు. కానీ, ఆయన మాత్రం రెండు దశాబ్దాలకు పైగా అక్కడే తిష్ట వేసుకుని కూర్చున్నారు. పై వారి అండదండలతో అక్కడే స్థిరపడిపోయారు. అక్కడి పరిస్థితుల్లో ఆరితేరిన పెద్దమనిషి తన చేతివాటం ప్రదర్శించం మొదలు పెట్టారు. బినామీల పేరిట దక్కించుకోవడం ఒకవేళ దక్కకపోతే.. తన అధికారంతో ఈవో వారిని ఇబ్బంది పెడితే తప్పని పరిస్థితిలో వదిలేసి వెళ్లేలా ప్రణాళికలు రచిస్తుంటాడు. తన పై అధికారులతో తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, తనను ఎవరూ ఏమీ చేయలేరని బాహటంగనే ప్రకటిస్తుంటాడు. ఈ తతంగానికి మొత్తం వేదికగా నిలుస్తోంది గుంజేడు ముసలమ్మ ఆలయం. గ్రా. గుంజేడు, మం. కొత్తగూడ, జి. మహబూబాబాబ్ లో ఈ వ్యవహారం సాగుతోంది.

### టెండర్ ముగిసిన నెలయినా..

గుంజేడు ఆలయ పరిధిలోని టెండర్లు మే30 తోనే ముగిసాయి. కానీ, ఈవో మాత్రం ఇంత వరకూ వాటిని చిత్తశుద్ధితో కూడిన టెండర్ నిర్వహించలేదు. టెండర్ ముగిసిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ పాత టెండర్ దారుకు హక్కుకు ఇవ్వకూడదు. కానీ, ఆయన తన వారికి నెల రోజులుగా వారికే అవకాశం కల్పించారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. వారితో కుమ్మక్కై తతంగాన్ని నడిపిస్తున్నాడు ఈవో. తన బినామీలకు టెండర్లను ఇప్పించుకునేందుకు అనువైన సమయం కోసం వ్యూహారచన చేశారు. వచ్చిన టెండర్ దారులు వారికి వారే వెనుదిరిగే విధంగా పదేపదే వాయిదాల పర్వాన్ని కొనసాగించాడు. ఏడు సార్లు వాయిదా వేయడంతో టెండరు దారులు విసిగెత్తి రావడం మానేస్తున్నారు.

### గర్భగుడి టికెట్ నుంచి తలనీలాల వరకూ దోపిడే..

ఈవో భిక్షమాచారి ఏ చిన్న అవకాశం ఉన్నా.. అవినీతికి పాల్పడుతుంటాడు. గర్భగుడిలోకి వెళ్లేందుకు రూ.10 టికెట్ ను విక్రయించాలి. కానీ, ఆయన చేతివాటం ప్రదర్శిస్తూ.. రూ.100 లకు తక్కువకు తీసుకోడు. ప్రభుత్వం నిర్ణయించిన రుసుంను మించి వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నాడు. భక్తులు హుండీలో వేసే కానులకను కూడా వేయనీయకుండా అడ్డుకుంటూ హారతి పళ్లెంలో వేయాలని సూచిస్తూ ఉంటాడు. పళ్లెంలో పడ్డ కానుకలను ప్రధాన పూజారి నర్సయ్యతో కలిసి పంచుకుంటుంటాడు. లడ్డు, పులిహోరాను ప్రధాన పూజారి నర్సయ్య, ఈవోలు ఇద్దరు కలిసి రూ.4 లక్షలకు అమ్ముకుని చెరి రెండు లక్షల చొప్పున పంచుకుంటున్నారు. ప్రతీ ఏడాద ఇదే తంతు కొనసాగుతోంది. వాహన పూజా విషయంలోనూ ఇంతే. నిర్దేశిత రుసుంకు మించి వసూల్లు పాల్పడుతున్నాడు. ఈవో తన బినామికి కూల్ డ్రింక్స్, కిరాణ దుకాణం పేరిట మద్యం, గుట్కాల అమ్మకానికి అనుమతి ఇచ్చారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో మద్యం అమ్మం ఏంటని ప్రజలు ఆగ్రహిస్తూ దుకాణాన్ని సీజ్ చేశారు. గతేడాది తలనీలాల టెండర్ దక్కించుకున్న వ్యక్తి ఈయన టార్చర్ భరించలేకపోయాడు. టెండర్ నగదు చెల్లించినా.. తప్పని పరిస్థితిలో వదిలేసి వెళ్లిపోవాల్సిన దుస్థితి కల్పించాడు. ఆ తలనీలాలను ఈవోనే సేకరించి భారీ ఎత్తున అవినీతికి పాల్పడ్డాడు.

### ప్రధాన పూజారితో కుమ్మక్కు..

ఆలయ ఈవో భిక్షమాచారి, ప్రధాన పూజారి నర్సయ్యతో కలిసి తన దందాను నడిపిస్తున్నాడు. వీరిద్దరు కలిసి టెండర్లను బినామీ పేరిట దక్కించుకుంటుంటారు. తన వారితోనే టెండర్ పాడించి తక్కువ ధరకు దక్కించుకుంటుంటాడు. ఇలా ప్రభుత్వానికి వెళ్లాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నాడు. కొబ్బరి కాయల టెండర్ కూడా వీరి కనుసన్నల్లోనే నడుస్తోంది. ప్రధాన పూజారి సతీమణి ఆ వ్యవహారాన్ని మొత్తం నడిపిస్తుంటుంది. ఆమే దగ్గరుండి క్రయ, విక్రయాలను చూసుకుంటుంది. కొబ్బరి చిప్పలు, ధాన్య సేకరణ పోగు చేసుకునే టెండర్ లైసెన్స్ లను కూడా వారే దక్కించుకున్నారు. వీటి వ్యవహారాన్ని కూడా నర్సయ్య సతీమణే చూసుకుంటుంది. భక్తులు సహజంగా దర్శనం పూర్తి చేసుకున్నాక హుండీలో కానుకలు సమర్పిస్తుంటారు.



### భారీ ఎత్తున ఆస్తులు.?

ఈవో తన ఇరవై ఏండ్ల ఉద్యోగంలో చేసిన అవినీతి, అక్రమాలకు నిదర్శనంగా భారీ ఎత్తున ఆస్తులు పేరుకుపోయాయి. తన స్వగ్రామం మరిపెడ బంగ్లా లో భారీ భవంతి నిర్మించుకున్నాడు. హన్మకొండతో పాటు హైదరాబాద్ లోని ప్రముఖ ప్రాంతంలో బిల్డింగ్ లు కొనుగోలు చేశారు. ఇదంతా ఎట్లా వచ్చింది అనేది ప్రశ్నార్థకంగా మారింది. అవినీతి, అక్రమాలతో ఆస్తులను భారీ ఎత్తున పోగేశారు. అధికారులు ఆయన ఆస్తులపై ప్రత్యేక దృష్టి సారించి విచారణ చేపట్టారు. నిజానిజాలు ఏమిటి అనేది అప్పుడు బయటపడుతాయి. ప్రజా, ప్రభుత్వ సొమ్మును దోచుకున్న ఈవోతో కక్కించే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలి.

### దేవాదాయ శాఖ మొద్దు నిద్ర..

ఒక ఉద్యోగి ఏ శాఖలోనైనా నిబంధనల మేరకు ఒక దగ్గర మూడేళ్ల కంటే ఎక్కువ పని చేయకూడదు. ఆయనను మాత్రం దేవాదాయ శాఖ 20 ఏళ్లుగా గుంజేడులోనే కొనసాగిస్తూ.. అవినీతి అనకొండను పెంచి పోషిస్తోంది. ఒకవేళ తనపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే మంత్రి, ఎమ్మెల్యే స్థాయిలో పైరవీ చేసి తనకు అనుకూలంగా మలుచుకుంటాడు. గుంజేడు సంబంధించిన ఒక ప్రముఖ పదవిలో ఉన్న వ్యక్తి కొన్ని నెలల క్రితం తన అక్రమాలపై ఫిర్యాదు చేస్తే అప్పటి డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ తో మాట్లాడించి ఆ వ్యక్తి నోరు మూయించాడు. ఫిర్యాదుదారుడు రెడ్యానాయక్ కు చెందిన సామాజిక వర్గం కావడం, ఆయన కూతురు ఎంపీ కవితకు దగ్గర కావడంతో ఆయన మాట విని నోరు మూసుకోవాల్సి వచ్చింది. ఈ లెక్కన ఈవో తనకు ఎవరు అడ్డు వచ్చినా.. ఏ స్థాయిలో అయినా పైరవీ చేయించుకుని బయటపడుతున్నాడు.

# బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

## ఎస్పీ అశోక్ కుమార్




తెలంగాణ ప్రభ (కోరుట్ల):కోరుట్ల నియోజకవర్గం లోని ఇబ్రహీంపట్నం,మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్ హెచ్ వో,రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు. 5ఎస్ అమలు తీరును పరి శీలించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీ లించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నా యని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశిం చారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24x7 గస్తీ నిర్వ హించాలని , సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదు లలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించా లని, సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో డీఎస్పీ ఉమామహేశ్వర రావు, మెట్ పల్లి సీ.ఐ నిరంజన్ రెడ్డి, ఎస్.ఐ అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడమే లక్ష్యం

### బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు మంగళవారం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

**తెలంగాణ ప్రభ (కోరుట్ల): మెటుపల్లి మండల ప్రజాప రిషత్ లో మెటుపల్లి పట్టణా నికి చెందిన రూ. 58,06,728 విలువగల 58 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మెటుపల్లి మున్సిపల్ చైర్మన్ రణవేని సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయిన్ పల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.**



## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



## కిరాణా షాప్ ల్లో అధికారులు తనిఖీ

తెలంగాణ ప్రభ (కోరుట్ల): జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో కిరాణా షాపులలో సరుకు లను మున్సిపల్ అధికారులు తనిఖీలు చేశారు. మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు ఈరోజు కోరుట్ల పట్టణంలో ఉన్న కిరాణా దుకాణాల యందు తనిఖీలు నిర్వహించి, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న వారికి మరియు ఎక్స్పైరీ డేట్ అయిపోయిన తినుబండారం షాపులో ఉంచిన వారికి జరిమా నాలు విధించడం జరిగింది. దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి, పర్యావరణానికి సహకరించాలని కోరడం జరిగింది. అంతేకాకుండా దుకాణదారులు తమ దుకాణాలలో ఉన్న తినుబండారాల ఎక్స్పైరీ డేట్ ను ఎప్పటికప్పుడు చూసుకొని ఎక్స్పైరీ డేట్ అయిపోయిన తినుబండారాలను దుకాణం నుండి తొలగించాలి లేని యెడల భారీ జరిమా నాలు విధించడమే కాకుండా చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, వార్డు ఆఫీసర్ ప్రసాద్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## సఫాయి అప్నావో బిమారీ భగావో

తెలంగాణ ప్రభ (కోరుట్ల): స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో భాగంగా ఈరోజు కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు సఫాయి అప్నావో బిమారీ భగావో కార్య క్రమంలో భాగంగా కల్లూరు రోడ్డు లోని జిల్లా పరిషత్ హై స్కూల్ గర్ల్స్ నందు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి సఫాయి అప్నా భిమారి భగావో కార్యక్రమంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు కొనసాగుతుంది. దీనిలో భాగంగా పాఠశాలలు, అంగన్వాడి సెంటర్ల యందు పరిశుభ్రతపై దృష్టి సారించడమే కాకుండా పట్టణ ప్రజలు తీసుకుంటున్న నీటి నాణ్యత పై కూడా శ్రద్ధను వహించాల్సిన అవసరం ఉంటుంది.